సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

గురువారం, ఆగస్టు 01, 2024

డిజిటల్



# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

2 లో

## సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

- కరీంనగర్ మిల్క్ సొసైటీతో సమన్వయం చేసుకొని 1800 పాడి పశువుల యూనిట్ల ఏర్పాటు
- మైక్రో ఎంటర్ప్రైజెస్ విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు
- స్కూల్ యూనిఫామ్ కుట్టు పనిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిన సిరిసిల్ల
- ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆదాయ వనరులను సృష్టించి, ఆర్థికంగా అభివృద్ధి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ఆదాయ వనరులు కల్పన దిశగా ప్రభుత్వం రూపొందించిన పలు ప్రణాళికలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ముందుగా వివరించారు. ప్రతి యూనిట్ ఏర్పాటు తీసుకోవాల్సిన చర్యలు, దీని వల్ల కలిగే లాభాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు దాదాపు లక్ష కోట్ల రూపాయల రుణాలు అందజేసి ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలని ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు.

## డీసీహెచ్ఎస్‌గా పంతగాని పెంచలయ్య

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో బుధవారం ఆసుపత్రుల సమన్వయ అధికారి డీసీహెచ్ఎస్‌గా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పంతగాని పెంచలయ్య బాధ్యతలు స్వీకరించారు. సర్జన్‌గా మంచి గుర్తింపు పొంది రికార్డు స్థాయిలో ఆపరేషన్లు చేసిన అనుభవం కలిగిన డాక్టర్‌గా ప్రజల్లో ఆదరణ పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ పంతగాని పెంచలయ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పెంచలయ్యకు పలువురు ప్రముఖులు, నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.






## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

3 లో

జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్

జిల్లా, మండల స్థాయి వైద్యాధికారులలో సమీక్ష

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి

'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'

ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342



# అర్హులైన జర్నలిస్టులకు డబుల్ ఇల్లు కేటాయించాలి

## ఆర్డీవో, ఎమ్మార్వోలకు వినతిపత్రం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయగా, వాటిని డబ్బులు తీసుకుని అనర్హులకు ఇచ్చారని వాటిని అర్హులకు ఇవ్వాలని మా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరి లక్ష్మీరాజం అన్నారు. మంగళవారం ఆర్డీఓ, ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన సీనియారిటీ ప్రకారం ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం తెలుపగా వాటిని తుంగలో తొక్కి డబ్బులు ఇచ్చినవారికి అనరులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇచ్చారు కోరుట్ల పట్టణం నుంచిగమెట్ పెల్లి ప్రాంతానికి సుమారుగా 10 కిలోమీటర్ల దూరం ఉంటాది. కానీ కోరుట్ల పట్టణంలో జర్నలిస్టులు లేరని మెట్పల్లి ప్రాంతానికి చెందిన వారికి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉండే విలేకరులు వార్తలు కవర్ చేయడానికి పది కిలోమీటర్ల దూరం వెళ్లి కవర్ చేయాలి. మెట్పల్లి ప్రాంతంలో వారికి ఇల్లు ఇస్తే అక్కడే ఉండి వార్తలు కవర్ చేయడానికి వీలవుతుంది. ఇప్పటికైనా అధికారులు నాయకులు అనర్హులైన విలేకరులను తీసివేసి అర్హులైన విలేకర్లకు ఇల్లు ఇవ్వాలని కోరామని తెలిపారు.



# ప్రెస్‌క్లబ్ కార్యవర్గానికి సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఉమ్మడి మండల దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో నూతన జర్నలిస్టుల సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యవర్గానికి ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమం సందర్భంగా మండల మాల మహానాడు అధ్యక్షులు మీర్జాపూర్ సాయిన్న, దావులయ్య మా ట్లాడుతూ.. ముందుగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ప్రధాన కార్యదర్శులతో పాటు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ సమాజంలో చిన్న పెద్ద నాయకులని తేడా చూపకుండా కుల మత బేదాభిప్రాయాలు చూపకుండా ప్రతి నాయకులందరి వార్తలను సేకరించాలని ఈ సన్మాన సభ సందర్భంగా పాత్రికేయ మిత్రులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ ఉపాధ్యక్షులు కృష్ణకుమార్ ,గౌరవ అధ్యక్షు లు గాయక్వాడ్ రాము, సభ్యులు సాయిలు, రాములు, రాజు, ప్యాట్ల పెంటయ్య, రాజు దళిత సంఘ నాయ కులు మాల మహానాడు అధ్యక్షులు సాయన్న ఉపాధ్యక్షులు కాలే సాయిలు మారుతి జంగం సాయిలు పాల గంగారాం ఎమ్మార్పీఎస్ నాయకులు దావులయ్య, ఆర్టీసీ డ్రైవర్ సాయిలు కన్నం సాయిలు కన్నం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆదాయ వనరులను సృష్టించి, ఆర్థికంగా అభివృద్ధి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ఆదాయ వనరులు కల్పన దిశగా ప్రభుత్వం రూపొందించిన పలు ప్రణాళికలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ముందుగా వివరించారు. ప్రతి యూనిట్ ఏర్పాటు తీసుకోవాల్సిన చర్యలు, దీని వల్ల కలిగే లాభాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు దాదాపు లక్ష కోట్ల రూపాయల రుణాలు అందజేసి ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలని ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు.

**రుణాలు అందజేత..**

ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఉన్న మహిళా సంఘాలకు 500 కోట్ల రూపాయల రుణాలు అందజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలను చిన్నచిన్న వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు తమకు అందే రుణాలను వినియోగించి ఆదాయ వనరులను సృష్టించుకోవాలని కలెక్టర్ సూచించారు.

**పాడి పశువుల యూనిట్ల ఏర్పాటు..**

మహిళా సంఘాలకు వివిధ వ్యాపారాల ఏర్పాటు పట్ల అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. పాడి పశువులు, కుట్టు మిషన్ కేంద్రాలు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు కష్టం హైరింగ్ సెంటర్స్, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్స్, మిల్క్ పార్లర్స్, క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ ,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ మొదలగు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 1800 , ఈడి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మరో 600 పాడి పశువుల యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, కరీంనగర్ మిల్క్ డైరీ యూనిట్ తో వీరిని సమన్వయం చేస్తామని, ఆసక్తి అర్హత కలిగిన మహిళా సంఘాల ద్వారా వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలో 5123 మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నామని, ప్రస్తుతం ఉన్న 3392 వ్యాపార యూనిట్ల విస్తరణ, 1607 నూతన వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో ఉన్న వ్యాపార యూనిట్లు నడిపే మహిళా సంఘాలతో చర్చించి వారి అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు . వ్యాపార అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.

**స్కూల్ యూనిఫామ్ కుట్టించే అశకాశం..**

మహిళా సంఘాల ద్వారా మన జిల్లాలో 31 యూనిట్ లు ఏర్పాటు చేసి స్కూల్ ఏకరూప దుస్తులు కుట్టించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కొట్టే అవకాశం కల్పించి, కుట్టుకూలీ ధర పెంచడం పట్ల మహిళా సంఘాల సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఏకరూప దుస్తులు కుట్టడంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అభినందించి సత్కరించారు.

**మైక్రో ఎంటర్ప్రైజెస్ విస్తరణకు చర్యలు**

జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 120 ఆహార శుద్ధి కేంద్రాల, 5 కష్టం హైరింగ్ సెంటర్లు, 1 మిల్క్ పార్లర్, 4 అమ్మ క్యాంటీన్లు, 1 ఈ వెట్ మేనేజ్మెంట్ , 1 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏర్పాటు లక్ష్యంగా పని చేస్తున్నామని, ఆసక్తి అర్హత కలిగిన మహిళ సంఘాలచే వీటిని ఏర్పాటు చేయించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మన సిరిసిల్ల జిల్లాలో 10 నూతన మీ సేవా కేంద్రాలను మహిళలచే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, అదనపు డి ఆర్ డి ఓ శ్రీనివాస్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు సరిత డి ఓ కరీంనగర్ డైరీ డాక్టర్ జయకర్ పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఈ డి ఎస్ సి కార్పొరేషన్ స్వప్న డిడిఎం నాబార్డ్ దిలీప్ లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ జిఎం ఇండస్ట్రీస్ భారతి పిడిఎఫ్ శ్రీనివాస్ జోనల్ మేనేజర్ శ్రీనిధి రవికుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లోవారంతా చిన్న నాటి స్నేహితులు... ఒకే చోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయి 26 సంవత్సరాల తర్వాత ఒక వేదిక ఏర్పాటు చేసుకొని చిన్నటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు కొంతమంది ఉద్యోగంలో స్థిరపడగా మరికొంతమంది వ్యాపారం. ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు, మండల పరిధిలోని సంగారెడ్డి జిల్లా మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు బుధవారం మండల పరిధిలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయంగా పలకరింపులు, ఆ లింగనాల, నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు ఫకీర్ మహమ్మద్, నవాబ్ రెడ్డి, విట్టల్, రాములు, నర్సింలు, శివానంద్, శ్రీనివాస్, ఫజల్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట చేరడంతో సందడిగా నెలకొంది.



# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ బి.సత్యప్రసాద్
## జిల్లా స్థాయి మండల వైద్యాధికారి, అధికారులలో సమీక్ష




**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల పట్టణంలో బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియం ఎంపీఓ, ఎంపీడీవో, మండల వైద్యాధికారి, పీహెచ్ సీ ఆశ వర్కర్ సూపర్వైజర్లతో, సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మండలంలో వారీగా సీజన్ వ్యాధుల పట్ల డెంగ్యూ కేసులపై మండల ప్రాథమిక ఆసుపత్రిలో నమోదైన డెంగ్యూ ఫీవర్ కేసులపై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో కేసుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ఆశ వర్కర్ ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేయాలని , గ్రామ పంచాయతీలు చెత్త ట్రాక్టర్లు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించాలని, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, డ్రైనేజీ శానిటేషన్ నిత్యం జరపాలని పంచాయతీ సెక్రెటరీ గ్రామాలు పరిశుభ్రత పై క్షేత్రస్థాయిలో మెరుగుపరచాలని ఆయన సూచించారు. కొడిమ్యాల , కథలాపూర్, కిలాగడ్డ, పి హెచ్ సి లు, 80 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో ఫీవర్ సర్వే చేయాలని, ఫీవర్ వచ్చిన వారికి తక్షణమే పరీక్షలు నిర్వహించాలని,డెంగ్యూ కేసులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంపీఓ, అందరూ కచ్చితంగా పంచాయతీ సెక్రటరీలు సమయపాలన పాటించాలని ఆయన ఆదేశాలు ఇచ్చారు. సమయానికి రాని పంచాయతీ సెక్రెటరీలను సస్పెండ్ చేయాలని ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి, డిపిఓ, రఘువరన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### డెంగీ ప్రభావిత ప్రాంతాల్లో తనిఖీ

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శానిటేషన్ పరిశీలించారు. గ్రామంలో నిల్వ ఉన్న డ్రైనేజీ మురుగునీరు శుభ్ర పరచాలని శానిటేషన్ ఎప్పటికప్పుడు నిర్వహించాలని. అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం గ్రామంలో పలు ఇండ్లలో తిరిగి గ్రామస్తులను ఆశ వర్కర్లు వస్తున్నారా లేదా సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో డంపు యార్డు పరిశీలించి గ్రామంలో చెత్త, తడి చెత్త, పోడి చెత్త సేకరిస్తున్నారు అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో, శ్రీనివాస్, డిప్యూటీ టీమ్ హెచ్ ఓ శ్రీనివాస్, ఎమ్మార్వో ఎంపీడీవో , ఎంపీఓ, సంబంధిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటారా ?



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** బీసీల హక్కులను కాలరాస్తున్న సర్కార్ ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికయ్యాక మరో మాట బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటారా...? ఇది ముమ్మాటికి చాలా అన్యాయమని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల లోపు ఓ బి సి డిక్లరేషన్ చేసి ,బీసీ కుల గణన చేసి బీసీలకు అదనంగా కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు పెంచుతామన్నారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాలలో బీసీ డిక్లరేషన్ పై ఊసే ఎత్తలేదని బీసీలకు ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉన్నందున ఎవరు ప్రశ్నించలేరని ఇప్పుడు ప్రభుత్వం మనసులో ఉన్న దురుద్దేశం బయటపడిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం మొండి చేయి చూపించడం ఇది బీసీలపై తీవ్ర వివక్ష చూపించడమేనని ఇది తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవాన్ని నయవంచన చేయడమేనని బీసీల నోటికాడి ముద్ద లాగి ఇతరులకు లబ్ధి చేకూర్చడమే అవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ఓబీసీ కుల గణన నిర్వహించిన తర్వాతే ఎలక్షన్లకు వెళ్లాలని బీసీల హక్కుల సాధన కోసం బీసీలందరూ ఏకమై 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్య పరిష్కరించాలి

## ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐటియూసి జిల్లా నాయకులు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు దుబాస్ రాములు, విట్టల్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కార్మికులు అప్పులు చేసి విద్యారిని, విద్యార్థుల భోజనం పెడుతున్నారన్నారు. కార్మికులను సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చి ఆరు నెలలు గడిచిన ఇప్పటివరకు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని మండిపడ్డారు. మధ్యాహ్న భోజన కార్మికుల కనీస వేతనాలు రూ.10వేలు చెల్లిస్తామని, వంట పాత్రలు కొనిస్తామన్నారు. జిల్లాకు 10 కోట్లు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడితే ఏఐటీయూసీ నాయకులకు అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని, వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఆలీ, వీరేశం, ఉష, సరిత, సత్యవతి, నాగమణి, రమణమ్మ, సిపిఐ నాయకులు నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలు ఇవ్వండి

## జిల్లా పాలనాధికారికి వినతిపత్రం అందజేత

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేశ స్థలాలు ఇవ్వాలని మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పాలనాధికారి సత్య ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇటీవల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడం జరిగింది. అట్టి జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్లలో చాలా మటుకు అనర్హులకు కేటాయించి అర్హులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. జగిత్యాల జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50% రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు కోరుట్లలో ఎవరికి అధికారికంగా ఇండ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించలేదని, అర్హత ఉన్నవారు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల్లో సీనియారిటీ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతను బట్టి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అల్లే రాము, పాత్రికేయులు లింగ ఉదయ్ కుమార్, కొండ్లెపు అర్జున్, కత్తిరాజ్ శంకర్, చిట్యాల గంగాధర్, వన తడుపుల నాగరాజు, కోడూరి ప్రేమ్, చింతోజి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఎం ఉద్యోగ విరమణ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాగ్ బంగ్లా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకం ప్రతాప్ ఈరోజు పదవి విరమణ చేశారు. ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ సన్మాన ఉత్సవం డాగ్ బంగ్లా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సేవలు అందించి, వాళ్ళ నైపుణ్యాన్ని నిరూపించుకోవాలని వారు అన్నారు. మీ హయంలో విద్యార్థులు ఎంతో తెలివితేటలతో ఉన్నంత స్థాయికి ఎదిగారని, వారి ఎదుగుదలనే ప్రభుత్వ ఉద్యోగికి తృప్తినిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు అంకం ప్రతాప్ మాట్లాడుతూ స్కూల్ పిల్లలతో తనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ, గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, విద్యార్థులు,తన తోటి ఉపాధ్యాయులు తనకు ఎంతో సహకరించారని, జ్ఞాపకం చేసుకుంటూ, తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఈఓ గంగుల నరేశన్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్, 21వ వార్డ్ కౌన్సిలర్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 'బృందా'గా కనిపించనున్న త్రిష

సీనియర్ హీరోయిన్స్ లో ఇప్పుడు త్రిషకి ఉన్న డిమాండ్ మరొకరికి లేదు అనడంలో అతిశయోక్తి లేదు. వరుసగా భారీ ప్రాజెక్టులను ఒప్పుకుంటూ ఆమె తన దూకుడును కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం ఆమె చిరంజీవి .. కమల్ .. మోహన్ లాల్ .. అజిత్ సినిమాలలో చేస్తుందంటే, ఎంత బిజీగా ఉందనేది అర్థం చేసుకోవచ్చు. అలాంటి త్రిష తన కెరియర్లో మొదటిసారిగా వెబ్ సిరీస్ చేసింది .. ఆ సిరీస్ పేరే 'బృందా'. ఆగస్టు 2వ తేదీ నుంచి ఈ సిరీస్ 'సోనీ లివ్'లో స్ట్రీమింగ్ అవుతుంది. త్రిష ఈ సిరీస్ లో ఆమె టైటిల్ రోల్ లో కనిపించనుంది. నాయికా ప్రధానమైన పాత్రలు చేయడం త్రిషకి అలవాటే. ఇంతకుముందు ఆమె చేసిన 'రాంగి' .. 'ది రోడ్' వంటి సినిమాలు ఆమెకి మంచి పేరు .. ప్రశంసలు తెచ్చిపెట్టాయి. అలాగే ఆమె ఈ సిరీస్ లో నటించింది. పోలీస్ ఆఫీసర్ గా ఆమె ఈ సిరీస్ లో నటించింది. ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ వదిలిన దగ్గర నుంచి అందరిలో ఉత్కంఠ పెరిగిపోతోంది. స్ట్రీమింగ్ డేట్ దగ్గర పడుతున్నకొద్దీ అభిమానులలో ఆసక్తి పెరిగిపోతోంది. జయప్రకాశ్ .. రవీంద్ర విజయ్ .. ఇంద్రజిత్ సుకుమారన్ .. ఆమని ముఖ్యమైన పాత్రలను పోషించిన ఈ సిరీస్ అంచనాలు పెరుగుతుండటం విశేషం.




